RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 142 బుధవారం 11-6-2025

**విలేకరులు కావలెను**

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్..!

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు మాజీ సీఎం కేసీఆర్.. ఏం చెప్పబోతున్నారు..?

2





## స్టేడియంలో తొక్కిసలాటకు బాధ్యులెవరు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన కర్ణాటక హైకోర్టు
- 9 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని హుకుంద
- కేసు బదిలీపై కోర్టుకు తెలుపడంలో విధానపరమైన లోపాన్ని ఒప్పుకున్న ఏజీ
- స్పందించేందుకు తగిన వ్యవధి కోరిన ప్రభుత్వం

2లో







## జోర్దార్‌గా బోనాలు

- భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు ఇప్పటికే రూ.20కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఉత్సవాలకు 28 ఆలయాలు ముస్తాబు
- కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి అధికారులకు మంత్రులు పొన్నం, కొండా సురేఖ దిశానిర్దేశం

**హైదరాబాద్:** 28 ఆలయాల్లో ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రావొద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌కు లోటు లేదని, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.20 కోట్లు ఇచ్చామని, బోనాల జాతర ఘనంగా జరపాలని వారు సూచించారు. నిధులు కావాలంటే సిఎం దృష్టికి తీసుకెళ్దామని ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు. బోనాలను విజయ వంతంగా నిర్వహించేలా అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసి ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. ఆషాఢ బోనాల జాతర సందర్భంగా మంత్రులు

మిగితా 2లో

## మొహర్రం ఊరేగింపుకు పకడ్బందీ ఏర్పాట్లు: పొన్నం



2

## ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా ప్రక్రియ ప్రారంభం: సీతక్క



2

## మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది: కిషన్‌రెడ్డి





హైదరాబాద్: దేశంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని

మిగితా 2లో





## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

**హైదరాబాద్ :** రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు

మిగితా 2లో

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్..!

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది.ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుధీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు.

కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానే అను చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ అంటూ చెప్పుకొచ్చింది. ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు వేయనుంది కమిషన్.

1. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. అప్పుడు సీఎంగా మీకు ప్రాథమికంగా వచ్చిన సమాచారం ఏంటి?
2. బ్యారేజీ కుంగిపోయిందన్న విషయం తెలియగానే అప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి?
3. బ్యారేజీ కుంగుబాటు తర్వాత ఎందుకని అక్కడికి ఎవరిని వెళ్లనివ్వకుండా రహస్యంగా ఉంచారు?
4. ఈ ప్రశ్నలతో పాటు కాళేశ్వరంలో ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఏంటి?
5. అప్పటి కేబినెట్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేదా? ఉంటే దానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?

ఇలా కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక ప్రశ్నలు అడగనున్నారు కమిషన్ చీఫ్ పీసీ ఘోష్.

మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్‌కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్‌కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. జన సమీకరణతో పాటు కేసీఆర్ వెంట కమిషన్ కార్యాలయంలోకి కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు హరీష్ రావు విచారణ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందున్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ నుంచి సచివాలయం రోడ్డు వరకు పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇదిలావుంటే, ఇప్పటికే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ 200మందికి పైగా విచారించి ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలలో కొనసాగిన మాజీ సీఎస్.సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది. ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణతో కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకం పూర్తి కానుంది. మొత్తంగా కాళేశ్వరం విచారణ ఎపిసోడ్‌లో బుధవారం కేసీఆర్ ఎంక్వయిరీ బిగ్ డే గా మారనుంది.

# జోర్దార్‌గా బోనాలు

పలు శాఖల అధికారులతో ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డిజిపి జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట్రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**గత సంవత్సరం మంత్రులకే ఇబ్బంది: మంత్రి కొండా**

ఇబ్బందులు ఎక్కడా రావొద్దని, గత సంవత్సరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కే ఇబ్బంది వచ్చిందని ఈసారి అలాంటిది సంఘటనలు పునరావృత్తం కావొద్దని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆమె తెలిపారు. జూన్ 26వ తేదీన తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుండగా అనంతరం బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయని మంత్రి పేర్కొన్నారు.ఆషాఢ మాసం మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతుండగా చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని మంత్రి తెలిపారు. గోల్కొండ బోనాలు ముగిసిన తర్వాతి వారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారని, ఆ తర్వాతి నుంచి లాల్‌దర్వజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుందని మంత్రి కొండా పేర్కొన్నారు. దేవాలయాలకు ఇచ్చే చెక్‌లను రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులు ఉద్యోగం మాదిరిగా కాకుండా సేవ చేస్తున్నామన్న దృక్పథంతో చేయాలని మంత్రి కొండా తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి పోలీసులు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి కొండా ఆదేశించారు.

**మరో 10 శాతం నిధులు అదనంగా: మంత్రి పొన్నం**

ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2024 యాక్షన్ ప్లాన్ ని సరిచేసుకొని 2025లో ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. గత సంవత్సరం జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. ఈసారి బోనాలకు నూతన దేవాలయాలను జత చేశామని ఈ నేపథ్యంలోనే మరో 10శాతం నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ గత ఏడాది చాలా ఫిర్యాదులు వచ్చాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రశాం తంగా బోనాల ఉత్సవాలు పూర్తయ్యేలా చూస్తామన్నారు. అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండి సమన్వయం చేసుకుంటామని డిజిపి తెలిపారు.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది: కిషన్‌రెడ్డి

అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు.కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు.ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు.

2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు.దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు.

తాజాగా జరిగిన అత్యంత దారుణమైన పెహల్గాం దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగంలోకి వెళ్లి ఉగ్ర స్థావరాలను పేల్చి మన వాయుసేన శక్తియుక్తులను ప్రపంచానికి చాటిచెప్పామని చెప్పారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించే దిశగా స్వదేశీ తయారీకి మోదీ సర్కారు ప్రోత్సాహాన్ని అందించిందని అన్నారు. మేకిన్ ఇండియా ద్వారా దేశీయంగా ఉత్పత్తులు తయారు చేసి, ఎగుమతులు పెంచి మన ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టపరిచారు. నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి దేశ విద్యా వ్యవస్థలో చరిత్రాత్మక మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని వెల్లడించారు.రహదారుల నిర్మాణానికి బడ్జెట్లో గత పదేళ్లలో ఏకంగా 500 శాతం మేర నిధులు పెరిగాయని కిషన్‌రెడ్డి చెప్పారు.

గత దశాబ్ద కాలంలో 'భారత్ మాల ప్రాజెక్టు' ద్వారా హైవే నెట్ వర్క్, స్మార్ట్ సిటీల అభివృద్ధి, రైలు కనెక్టివిటీ ప్రాజెక్టులకు భారీగా నిధులు పెరిగాయని తెలిపారు. అనుసంధానత విషయంలో హైరా మోడల్ ను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పస్తుతం దేశవ్యాప్తంగా 136 వందేభారత్ రైళ్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని, వీటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని తెలిపారు. 2014లో 71 ఎయిర్ పోర్టులు ఉండగా, గత 11 ఏళ్లలో ఆ సంఖ్య 159కి పెరిగిందని గుర్తు చేశారు. 2014కు ముందు కేవలం 5 నగరాల్లోనే మెట్రో కనెక్టివిటీ ఉండగా 2025 నాటికి దేశవ్యాప్తంగా 23 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా పక్రియ ప్రారంభం: సీతక్క

హైదరాబాద్ : ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్‌ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు.గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్‌ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతం లో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది.రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు కేటాయించారని తెలిపారు.పెసా నిబంధనలకు విరుద్దంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు.భద్రాచలం లో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చామని స్పష్టం చేశారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బిఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యా పరమైన ఆర్థిక సహాయంలోను రుణాలు అందించి చేయూత ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఏటీఎం కార్డు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జీలు ఉండవని తెలిపారు.సహజ మరణానికి పది లక్షల వరకు ప్రమాద బీమా : సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకుకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు విద్యా రుణం ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవని, అర్బన్ ప్రాపర్టీ, నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు. విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు.తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం అని, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పీక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని, గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు.పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ : తెలంగాణ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రంలోని వనరులను వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75శాతం టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్‌డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియంలో తొక్కిసలాటకు బాధ్యులెవరు?

బెంగళూరు: ఎం. చిన్నస్వామిస్టేడియం వద్ద తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులు, విధాన పరమైన లోపాల విషయంలో కర్ణాటక హైకోర్టు రాష్ట్రప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. తొక్కిసలాట కేసులో సుమోటోగా దాఖలైన పిటిషన్ ను విచారిస్తున్న హైకోర్టు ఈ కేసులో బాధ్యులు ఎవరని నిలదీసింది. జవాబుదారీ తనం కోరింది. విధానపరమైన లోపాలు, జన సమూహం నిర్వహణ, అనుమతులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న జాగ్రత్తలకు సంబంధించి 9 ప్రశ్నలు సంధించింది. తమ ప్రశ్నలకు జవాబు సమర్పించాలని ఆదేశించింది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 1 మంది చనిపోయారు, 50 మందికిపైగా గాయపడ్డారు. ఆ తర్వాత జూన్ 5న హైకోర్టు ఈ ఘటనను సూమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ దుర్ఘటనకు కారణమేమిటో, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలా నివారించాలో తేల్చాలని హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తొక్కిసలాట కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేసినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. అయినా, బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఇంకా అరెస్ట్ లు చేస్తోంది. నిందితులను కబ్బన్ పార్క్ పోలీసు స్టేషన్ ముందు హాజరు పరుస్తున్నారు. కేసుబదిలీ గురించి కోర్టుకుతెలుపడంలో విధానపమైన తప్పుజరిగినట్లు అడ్వొకేట్ జనరల్ అంగీకరించారు.

కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వేసిన ప్రశ్నలు.

1.విజయోత్సవ వేడుకను ఎప్పుడు, ఎవరు ఏ విధంగా నిర్వహించాలని నిర్ణయించారు?
2. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
3 .ప్రజలను క్రమబద్ధీకరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
4. వేదిక వద్ద ఎలాంటి వైద్య ,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు?
5. వేడుక సమయంలో ఎంత మంది ఉండవచ్చునని అంచనా వేశారా?
6.గాయపడిన వారికి వెంటనే వైద్య సహాయం అందించారా? లేకుంటే ఎందుకు?
7. గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి ఎంత సమయం పట్టింది?
8. ఈ తరహా క్రీడా కార్యక్రమం లేదా వేడుకలలో 50 వేలమందికంటే ఎక్కువ మంది వస్తే.. నిర్వహించడానికి ఏదైనా స్టాండర్డ్ ఆపరేటింగ్ పాలసీ ని రూపొందించారా?
9. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏదైనా అనుమతి కోరారా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు దాఖలుకు రాష్ట్రప్రభుత్వం కొంత వ్యవధి కోరింది. సమాధానాలు సీల్ట్ కవర్ లో సమర్పించాలని భావిస్తున్నారు.

నిందితులు తన అరెస్ట్ ల చట్టబద్ధతను సవాల్ చేసేందుకు యత్నిస్తున్నారని, దర్యాప్తు సంస్థలు, అరెస్ట్ ఏజెన్సీల మధ్య వ్యత్యాసాన్ని నిలదీస్తున్నారని. అందువల్ల బహిరంగంగా కోర్టుకు మరిన్ని వివరాలు వెల్లడించలేమని ఏజీ కోర్టుకు నివేదించారు. తొక్కిసలాట కేసులో అరెస్ట్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అధికారి నిఖిల్ సోసలే తన అరెస్ట్ చట్టవిరుద్ధమని కోర్టుకు తెలిపారు. కాగా, ఈవెంట్ నిర్వాహకుడు డిఎన్ ఏ ఎంటర్టైన్మెంట్ నెట్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్.. తన పిటిషన్ లో ముఖ్యమంత్రి అందరినీ సన్మాన సభకు ఆహ్వానించారని తెలిపారు..ఈ కేసులో అడ్వొకేట్ జనరల్ వ్యవధి కోరినందువల్ల, తదుపరి విచారణ తేదీ తర్వాత ప్రకటిస్తారు.

# మొహర్రం ఊరేగింపుకు పకడ్బందీ ఏర్పాట్లు: పొన్నం ప్రభాకర్

/ హైదరాబాద్ : జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జిహెచ్.ఎంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 11 జూన్ 2025

## విద్యార్థుల చేరిక కై "ఏల్లూరు లో బడిబాట





**కొల్లాపూర్ జూన్ 10. (నేటి సత్యం ప్రతినిధి)**పిల్లలకు ఉచితము గా పాఠ్య పుస్తకాలను, ఉచిత స్కూల్ డ్రెస్సులను, మధ్యాహ్న భోజన పథకము ను కల్పిస్తూ మంచి శిక్షకులైన ఉపాధ్యాయులచే ఉచితము గా విద్యాబోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాల లోనే మీ పిల్లలను చేర్పించండి అంటు ఎల్లూరు గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు ఏల్లూరు గ్రామం లోని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

"బడిబాట" కార్యక్రమము లో భాగం గా మంగళవారం ఉదయం కొల్లాపూర్ మండలం ఏల్లూరు గ్రామం లో గ్రామ పెద్దలు, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులు వీధి వీధి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు చేస్తున్న విద్యా బోధన గురించి గ్రామం లోని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ వారి పిల్లలను ఎల్లూరు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరిన కోరిక మేరకు బడి ఈడు పిల్లల తల్లిదండ్రులు సానుకూలం గా స్పందిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పిస్తామని ఉపాధ్యాయులకు గ్రామ పెద్దలకు తమ అంగీకార సమ్మతులను తెలియజేశారు.


ఇట్టి బడిబాట కార్యక్రమం లో ఏల్లూరు గ్రామ పూర్వ సర్పంచ్ లు జట పోలు శేఖర్ రెడ్డి , సోమిశెట్టి చంద్రశేఖర్ శెట్టి, బాలిరెడ్డి షబ్బీర్ ( రిటైర్డ్ టీచర్), ఉపాధ్యాయులు రఘువరన్ రెడ్డి, మునీశ్వర్, డి. శ్రీకాంత్ , రంగినేని శ్రీధర్ , రాము, చక్రధర్ రెడ్డి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో కలిసి వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ : జూన్ 10 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హయత్ నగర్ డివిజన్ లోని జేష్పాల్ ఫర్నిచర్ వద్ద నుండి బంజారా కాలనీ కల్వెర్ట్ వరకు నిర్మిస్తున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులు గతంలో నిధుల కొరత వల్ల మధ్యలో ఆగిపోవడం మరియు ఇపుడు వరద నీటి కాలువ పూర్తిస్థాయిలో నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి లెవెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తిచేయాలని వారు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రమేష్ బాబు, డి ఈ దామోదర్ , ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ సీపీఐ మండల మహాసభ లు జయప్రదం చేయండి: సిపిఐ నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్: జూన్ 10 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** అబ్దుల్లాపూర్ మెట్ సీపీఐ మండల మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారీ ని కలిసి కరపత్రం కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మాదాపూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు...



**గన్నేరువరం నేటి సత్యం , జూన్ 10(ముడికే రమేష్ యాదవ్):**గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలోపోచమ్మ బోనాలు చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నది బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్,కుమ్మరి శంకర్,సంపతి శ్రీనివాస్, సంపతి వెంకటయ్య, సంపతి కొమురయ్య, సంపతి మొండయ్య, నవ్వుండ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

### ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్ గారు






**మియాపూర్ నేటి సత్యం జూన్ 10**అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ(ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో 2వ రోజు శిక్షణ తరగతులు ప్రారంభ%శీ% అయ్యాయిఈ శిక్షణ తరగతులకు ఉపాధ్యాయులుగా

ఏఐఎఫ్ డిఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్ గారు బోధించారు ఈ సందర్భంగా అశోక్ ఓంకర్ గారు మాట్లాడుతూ..... ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ,విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పోనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన, అనాలోచిత చర్యలు చేపడుతుంది ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యునివర్సిటీ అనీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ ల నిధులు 8 వేల కోట్లు బకాయిలు 3సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదనపు చెందుతున్నారు. 12 ఎస్సి గురుకులాల జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్నీ వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా ఇంజనీరింగ్ ఫీజులు పెంచే ఆలోచన విధానాన్ని మానుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగా సమస్యల పరిష్కరణకై పెద్దపీట వేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిపించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని సమరశీల పోరాటాల నిర్మించాలని వారు అన్నారు.ఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన గడ్డం నాగార్జున నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మలోతు జబ్బర్ నాయక్,జాతీయ కమిటీ సభ్యులు డక్క కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు టె%శీ%కటి కుమార్, గడ్డం శ్రీకాంత్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ రాష్ట్ర నాయకులు మార్త నాగరాజు, పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి, కీర్తన, వేణు తదితరు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి





### ఘనంగా చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు

### సిపిఐ జిల్లా కార్యదర్శ పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల. (నేటి సత్యం జూన్ 10** ఈరోజు చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి పనిచేస్తుందని ఎన్నికలకు రాకముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ 11 సంవత్సరాల ఆయన 11 రూపాయలు కూడా వేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు ఒకపక్క యువతీ యువకులకు ఉద్యోగాలు రాక చెడు విసరాలకు బానిసలై బలైపోవడం జరుగుతుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న మోడీ లక్ష ఉద్యోగాలు చేయలేదని తెలిపారు అదే విధంగా రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని దానికి అనుగుణంగా ప్రజల యొక్క తరసరి ఆదాయం పెరగటం లేదని వాపోయారు రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రజల కొనుగోలు శక్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారాలను వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చెల్లించే పన్నులు ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు చేవెళ్లలోని 75 వ సర్వే నెంబర్ లో సుమారు రెండున్నర సంవత్సరాల నుండి భూ పోరాట కేంద్రంలోగుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు ఈరోజు జరిగిన చేవెళ్ల మండల మహా సభలలో నూతన కమిటీని 27 మంది కౌన్సిల్ సభ్యులతో 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు రెండవసారి సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డిని సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకోబడిన నూతన కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి సుభాన్ రెడ్డి ఏం సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ నీలని ఎలీషా కృష్ణ లలిత మీనాక్షి జయమ్మ బాబురావు పాపయ్య వినోద ఒగ్గు సత్యనారాయణ కృష్ణ చారి పోచయ్య అంజిరెడ్డి మల్లారెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు



**హైదరాబాద్. (నేటి సత్యం జూన్ 10** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20%పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజీ ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు



## మాదాపూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు...

**గన్నేరువరం :నేటి సత్యం జూన్ 10(ముడికే రమేష్ యాదవ్):**గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలోపోచమ్మ బోనాలు చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నది బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్,కుమ్మరి శంకర్,సంపతి శ్రీనివాస్, సంపతి వెంకటయ్య, సంపతి కొమురయ్య, సంపతి మొండయ్య, నవ్వుండ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 11 జూన్ 2025

# బట్టి విక్రమార్కకు హోమ్ మినిస్టర్... వివేక్ కు పవర్ ఫుల్ హోదా.... ఆలస్యమేనయమైంది...

**హైదరాబాద్ జూన్ 10 నేటి సత్యం న్యూస్ ప్రతినిధి:**ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమే మంచిదయింది.. .. తెలంగాణ కేబినెట్ విస్తరణ జరిగింది. ఐదుగురు అన్న చోట ముగ్గురితో సరిపెట్టారు. సామాజిక సమతుల్యంతో కేబినెట్ పోస్టులు భర్తీ చేశారు.రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు అలకబూనినా.. కాంగ్రెస్ పెద్దలు నచ్చజెప్పడంతో కూల్ అయ్యారు. సుదర్శన్‌రెడ్డి మాత్రం ఇంకా ఫైర్ మీదే ఉన్నారు. ఆయన వర్గీయులు రాజీనామాలతో రచ్చ రాజేస్తున్నారు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లారు. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖర్గేలను కలిశారు. కేబినెట్ విస్తరణ, ఆ తర్వాత జరిగిన పరిణామాలను అధిష్టానానికి వివరించారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులపై కూడా చర్చిస్తున్నారు.

**ఎవరికి ఏ శాఖ అంటే..!**

కొత్త మంత్రుల్లో వివేక్ వెంకటస్వామి కీలకమైన విద్యుత్ శాఖ కావాలని కోరుతున్నట్టు సమాచారం. వాకిటి శ్రీహరికి క్రీడ, యువజన, న్యాయ శాఖలు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అడ్లూరి లక్ష్మణ్‌కి ఎస్సీ వెల్ఫేర్ శాఖ ఇచ్చే ఛాన్సెస్ ఉన్నాయి. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దాదాపు ఫైనల్ అయ్యాయని అంటున్నారు. అయితే, ఇప్పటికే ఉన్న పలువురు మంత్రుల శాఖల మార్పులపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది.

**హోంమంత్రిగా భట్టి?**



హోం శాఖ ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉంది. లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేకంగా ఓ మంత్రి ఉండాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అందుకే, హోంశాఖను భట్టి విక్రమార్కకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే.. ఆర్థిక శాఖను కూడా భట్టి దగ్గరే ఉంచుతారా? మరొకరికి బదలాయిస్తారా? అనేది ఆసక్తికరం. మిగతా మంత్రుల శాఖలోనూ స్వల్ప మార్పులు జరుగుతాయని ఢిల్లీ వర్గాల సమాచారం.

**సుదర్శన్‌రెడ్డి కోసం..**

మరోవైపు, సుదర్శన్‌రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించకపోవడంపై బోధన్ కాంగ్రెస్ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. ఇప్పటికే 31 మంది నాయకులు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కేబినెట్‌లో మరో ఇద్దరికి ఛాన్స్ ఉండటంతో ఇప్పుడు పోరాడితే.. అప్పటి వరకైనా వస్తుందనే ధీమాతో తగ్గేదేలే అంటున్నారు. బీటీ నగర్‌లో వాటర్ ట్యాంక్ ఎక్కి ఓ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. స్థానిక బస్ స్టాండ్ దగ్గర బోధన్ పట్టణ కాంగ్రెస్ నేతల నిరసన నిర్వహించారు. అటు, కేబినెట్ బెర్త్‌పై ఆశలు పెట్టుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాజిటివ్‌గా స్పందించారు. త్వరలోనే మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు వేములవాడ ఎమ్మెల్యే.

**కాంగ్రెస్‌లో ఆ మార్పు మంచిదే..**

గతంలో కాంగ్రెస్ పార్టీ అంటే అలకలు, గొడవలకు కేరాఫ్‌గా ఉండేది. రేవంత్ వచ్చాక అలాంటి వాటికి చెక్ పడింది. కేబినెట్ విస్తరణలో అసంతృప్తులను బుజ్జగించిన విధానం బాగుంది. ఇలా మంత్రుల పదవీ స్వీకారం ముగిసిందో లేదో.. అలా ఇంఛార్జ్ మీనాక్షి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆశావహుల ఇంటికి వెళ్లి కలిశారు. వారికి ఈసారి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేకపోయారో వివరంగా చెప్పారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నచ్చజెప్పారు. ఆ చర్చలు ఫలించి ఎలాంటి అసంతృప్తులు లేకుండా కేబినెట్ కథ సుఖాంతం అయింది. కాంగ్రెస్‌లో ఇలాంటి మార్పు మంచిదే

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ.

**తెలకపల్లి. నేటి సత్యం జూన్ 10** తెల్కపల్లి జూన్ 6 అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) 18వ మండల మహాసభలు మండల కేంద్రంలో ని శివగంగ ఫంక్షన్ హాల్ లో జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్.బాలమురళి కృష్ణ అధ్యక్షతన జరిగింది మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో అర్హులైన అన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు జాబితా వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై లిస్టు పెట్టాలని అన్నారు . వీటితోపాటు రాజీవ్ యువ వికాస పథకంలో




దరఖాస్తు పెట్టుకున్న నిరుపేద యువకులకు సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి వక్ర భాష్యం చెబుతు కమ్యూనిస్టుల నాయకత్వంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ రైతంగా పోరాటాన్ని హిందువులు ముస్లింలపై చేసిన మతపరమైన యుద్ధంగా చెబుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాని హైజాక్ చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మతం పేరుతో ప్రజలను విభజించి మతం సామరస్యానికి విఘాతం కలిగించే చర్యలకుపూను కొంటుందని.ఆయన విమర్శించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలమురళీకృష్ణ తెల్కపల్లి సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశామోని ఆంజనేయులు సిపిఐ తెల్కపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఎస్ బాలస్వామి ఏ వెంకటస్వామి డి సీతయ్య విష్ణు బుగ్గ స్వామి డి బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ విగ్రహాల తొలగింపు, మాయం. ఆందోళనలో ఆర్యవైశ్య నాయకులు...

**కొల్లాపూర్, జూన్ 10. ( నేటి సత్యంప్రతినిధి)** భారతదేశానికి స్వాతంత్రం ను సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు నేడు కొందరి మూలం గా భద్రతా భరోసా లేకుండా పోతున్నదని, గాంధీజీ విగ్రహాలను రూపురేఖలు లేకుండా చేయాలనే కుట్రలో కొంతమంది దుండగులు అధికార పార్టీ నాయకుల అండదండలతో గాంధీజీ విగ్రహాలను తొలగించ డం , మాయం చేయడం చేస్తున్నారని పెద్ద కొత్తపల్లి మండల ఆర్యవైశ్యులు ఆందోళన వెలిబుచ్చారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం (మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రం లో ఒకనాటి పాత పోలీస్ స్టేషన్ ముందు దాదాపు 60 ఏళ్ల కిందట ఏర్పాటు చేసి ఉన్న గాంధీజీ విగ్రహం ను, పెద్దకొత్తపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న గాంధీజీ విగ్రహాలను సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు తొలగింపజేయడం అట్టి విగ్రహాలను మాయం చేయడం జరిగిందని ఆర్యవైశ్యులు ఆందోళన వెలుగుచ్చారు. గాంధీజీ విగ్రహాల అక్రమ తొలగింపు, విగ్రహాలను మాయం చేసిన సంఘటనల గురించి పెద్దకొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పు శివయ్య , కిషోర్ కుమార్ తోపాటు మరికొంతమంది ఆర్యవైశ్యులు పెద్దకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా పెద్దకొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహాత్మా గాంధీజీ ఆర్యవైశ్య కులానికి చెందిన వ్యక్తి కాబట్టి ఆర్యవైశ్యులను కించపరిచే విధం గా కొంతమంది దుర్మార్గులు గాంధీజీ విగ్రహాలను తొలగింపజేసి పూజ్య బాపూజీ ని ఆర్యవైశ్య నేతలను అవమాన పరుస్తున్నారని వారు ఆందోళన




వెలిబుచ్చారు పెద్ద కొత్తపల్లి మండల కేంద్రం లో గతం లో పోలీస్ స్టేషన్ భవనం ముందు ఏనాడో మహాత్మా గాంధీ విగ్రహానికి ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి పోలీస్ స్టేషన్ భవనం స్థానం లో ఇటీవల ప్రభుత్వం మండల రెవెన్యూ కార్యాలయం (తహసిల్దార్) నూతన భవనాలను నిర్మించిందని ,అట్టి భవనానికి మాహాత్మ గాంధీ(విగ్రహం) కార్యాలయం కి అడ్డు వస్తుందని భావించి, మహాత్మా గాంధీ విగ్రహాలను,గాంధీజీ పేరు ప్రతిష్టలను లేకుండా చేయాలని గాంధీజీ విగ్రహమును కొంతమంది వ్యక్తులు అధికార పార్టీ నేతల అండదండలతో సోమవారం రాత్రికి రాత్రే ఎలాంటి ముందస్తు సమాచారము లేకుండానే తొలగించి మాయం చేయడం ఎంతవరకు సబవు అని విగ్రహం తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆర్యవైశ్య సంఘ నాయకులు తమ ఆందోళనలను వెలిబుచ్చారు. తాను ప్రాతినిత్యం వహిస్తున్న కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము పెద్ద కొత్తపల్లి మండల కేంద్రం లో గాంధీజీ విగ్రహాల తొలగింపు, విగ్రహాలను మాయం చేసిన సంఘటనలపై రాష్ట్ర మంత్రి, కొల్లాపూర్ శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి గాంధీజీ విగ్రహాలను తొలగింపజేసిన వారిపై చర్య తీసుకొని, జాతిపిత మహాత్మా గాంధీ కి అవమాన పరిచినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆర్యవైశ్య సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ చూసినా జాతిపిత మహాత్మా గాంధీజీ అంటేనే పాలకులు అధికార పార్టీ నేతలు హేవగించుకుంటున్నారని, మహాత్మా గాంధీజీని గౌరవించకుండా మహాత్మా గాంధీ రూపును, పేరు ప్రతిష్టలను లేకుండా చేయాలని చూస్తున్నారని ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆరోపించారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రం లో మహాత్మా గాంధీజీ విగ్రహాలను తొల గింప చేసిన దుండగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని తొలగింపబడిన స్థానం ల లోనే గాంధీజీ విగ్రహాలను తిరిగి ఏర్పాట్లు చేయాలనీ లేకుంటే ఆర్యవైశ్యుల తో పాటు ఇతర కులాలకు చెందిన మహాత్మా గాంధీ అభిమానులను ప్రజలను సమీకరించుకొని ప్రజాక్షేత్రం లోకి వెళ్లి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని పెద్దకొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, కొల్లాపూర్ నియోజక వర్గ శాసనసభ్యున్ని, మంత్రి జూపల్లి కృష్ణారావుని హెచ్చరించారు. ఏది ఏమైనా మహాత్మా గాంధీజీ విగ్రహాలను గౌరవించకుండా పూజించకుండా కొత్త వాటిని ఏర్పాటు చేయకుండా అక్కడక్కడ గ్రామాలలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం లను గుర్తుతెలియని దుండగులు అధికార పార్టీ నాయకుల అండదండలతో రాత్రికి రాత్రే తొలగింప చేయడము పట్ల పెద్దకొత్తపల్లి మండలం లో సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

# కళామతల్లి, అభిమానుల ఆశీస్సులతో ఎన్టీఆర్ దీవెనలతో బాలకృష్ణ మరింత ఎత్తుకు ఎదగాలి....

**కొల్లాపూర్, జూన్ 10. ( నేటి సత్యం ప్రతినిధి:యస్.పి. మల్లికార్జున సాగర్)**కళామతల్లి, అభిమానుల ఆశీస్సులతో దివి లోని స్వర్గీయ ఎన్. టి .రామారావు దీవెనలతో నందమూరి బాలకృష్ణ మరింత ఎత్తుకు ఎదుగుతూ కలకాలం కళామ తల్లికి, హిందూపురం ప్రజలకు సేవలు చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘాల ప్రధాన కార్యదర్శి గుంద్రెడ్డి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 65 వ జన్మదిన వేడుకల ను గుంద్రెడ్డి బ్రహ్మానంద రెడ్డి తాలూకా ఫ్యాన్స్ లెజెండ్ భాస్కర్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో మంగళవారం బాలకృష్ణ అభిమానులు ఘనం గా నిర్వహించుకున్నారు. కొల్లాపూర్ పట్టణము లోని శివాలయం లో బాలకృష్ణ పేరు మీద పూజలు చేయించి, తమ అభిమాన హీరో బాలకృష్ణ ముందు ముందు మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ శివు ప్రార్థించారు. అనంతరం కొల్లాపూర్ పట్టణము లోని విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షం లో బాలకృష్ణ 65వ జన్మదిన కేక్ ను కట్ చేసి , వృద్ధులకు పండ్లు, బ్రెడ్స్, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాలకు పైగా సినీ రంగం లో సంచనాలు సృష్టిస్తూ మూవీలు డబల్ హ్యాట్రిక్ కొడుతూ రాజకీయ రంగం లో హిందూపురం ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ కొడుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా పేదలకు సేవ చేస్తూ ఆపద లో ఉన్న వారికి ఆర్థికం గా ఆదుకుంటున్న పద్మభూషణ్ నటసింహం, బాక్సాఫీస్ బొనాంజా యుగాస్టార్ యువరత్న గా



వెలుగొందుతున్న తమ అభిమాన హీరో నందమూరి బాలకృష్ణ కళామ తల్లి దీవెనలతో, దైవ సమానులు స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీస్సులతో ముందు ముందు మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో బ్రహ్మానంద రెడ్డి, పేపరు ఖాదర్, లెజెండ్ భాస్కర్, వి నోద్ రెడ్డి , శివ, బాలయ్య, గోపి, కుమార్ ,నిరంజన్ ,విష్ణు, కురుమయ్య , రాజేందర్ సింగ్ నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ జన్మదిన వేడుకలు



**హస్తినాపురం: జూన్ 10నేటి సత్యం , జూన్ 10 ప్రతినిధి** మిమిక్రీ యాకన్న: జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ ,హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జన్మదిన సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ విశ్వేశ్వరయ్య కాలనీ శ్రీ రమణ కాలనీ శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 తదితర కాలనీలవాసులు సుజాత నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ ....తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.డివిజన్ అభివృద్ధి తన ఏకైక లక్ష్యమని ఆమె అన్నారు.

# నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు



**శేర్లింగంపల్లి. నేటి సత్యం . జూన్ 10**శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా జర్నలిస్టుల టీ డబ్ల్యూ జే ఎఫ్ కార్యవర్గం..

..



**వనపర్తి ( కొల్లాపూర్) జూన్ 10 నేటి సత్యం ప్రతినిధి)**వనపర్తి జిల్లా జర్నలిస్టుల టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా మహాసభల సందర్భం గా మంగళవారం రోజు టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, సంఘ ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ ఆధ్వర్యం లో జర్నలిస్టులు నిర్వహించుకున్నారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్ ) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షులుగా జూటూరు రాము (నవతెలంగాణ), కార్యదర్శి గా అక్కల శ్రీనివాస్ గౌడ్ ( మెట్రో ఈవినింగ్), ఉపాధ్యక్షులు గా కే. సురేందర్ గౌడ్ ( మా టీవీ), పెరుమళ్ళ వెంకటేశ్వర్లు (సత్యవార్త ), పొర్ల రవీందర్ గౌడ్ ( ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శులుగా చారగొండ బాబు (ప్రజా సాక్షి), బక్కి బాబు (నవతెలంగాణ), ఎన్. నాగభూషణం ( తెలుగు సత్తా), కోశాధికారిగా పి. శ్రీనివాసులు (సత్యవార్త), ఆర్గనైజేషన్ కార్యదర్శి గా పోతులపల్లి వెంకటేష్ ( మెట్రో ఈవినింగ్ ), ఈసీ మెంబర్లు గా పెబ్బేటి రాము (టీవీ 6), పోతుగంటి విష్ణు ( అభినయ), ఆత్మకూర్ గోపాల్ (మెట్రో ఈవినింగ్ ), గుంటి విష్ణువర్ధన్ (రాజముద్ర ), కే. వెంకటేష్ నాయక్ ( సత్య వార్త), జి. రవికుమార్ చారి (ఉదయం), మన్మోహన్ ( నవతెలంగాణ ), బాలకృష్ణ (మెట్రో ఈవినింగ్), పెద్దిగారి రంజిత్ ( పీపుల్స్ మోటివేషన్) లను ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.

అలాగే స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా పెద్దిగారి స్వామి (సత్యవార్త), జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా పూరి సురేష్ శెట్టి (మన తెలంగాణ), ఈనాడు రమేష్ (వాయిస్ ఆఫ్ వర్డ్స్) చిన్న పత్రికల అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ గా వి. అశోక్ కుమార్ ( సత్యవార్త) లను జిల్లా మహాసభ ఎన్నుకున్నది.

# గజకర్ణ - గోకర్ణ విద్యలు



**పరకాయ ప్రవేశ విద్య తెలిసిన శరభుడు, ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుడు.. రత్నాకర మహారాణి కాంతిసేనవల్ల మోసపోయారు. వీరసేనుడనే మహారాజును ఆశ్రయించారు. మహేంద్రజాల విద్య తెలిసిన వీరసేనుడు సైతం కాంతిసేన వల్ల పరాభవం పొందాడు. దాంతో టక్కు- టమార విద్యలు తెలిసిన గజదొంగలను కాంతిసేనపై ఉసిగొల్పాడు వీరసేనుడు.మరోసారి టక్కరి, టమారి రత్నాకర నగరానికి వెళ్లారు. అంతకుముందు వచ్చిన వీరసేనుడి లాంటివాళ్లకు ఆశపెట్టినట్లే.. వీళ్లను కూడా పెళ్లి చేసుకుంటానని మోసపుచ్చింది కాంతిసేన. పెళ్లికి ముందే విద్యలను ధారపోయాలని నియమం పెట్టింది. ఆనక పెళ్లి మాట పక్కనపెట్టి.. ఖైదులో పెట్టించింది.ఆ ఉదంతంతో వీరసేనుడికి పట్టుదల పెరిగింది. కాంతిసేన వద్దనున్న విద్యలకంటే పైస్థాయి విద్యలు కలవారిని ఆశ్రయించి, ఎలాగైనా ఆమెను పరాభవించాలని దీక్ష పూనాడు. శాంబరీ విద్యలు నేర్చిన వారిని వెతుక్కుంటూ దేశాటనం చేయసాగాడు.ఒక అగ్రహారంలో అతనికి జలంధరుడనే బ్రాహ్మణుడు లభించాడు. ఆయనకు గజకర్ణ- గోకర్ణ విద్యలు తెలుసు. మాయా విద్యల్లో ఆ రెండిటికీ పైన విద్యలు లేవు. కానీ, జలంధరుడు మహాతపశ్శాలి. ఆయన తన విద్యలను ఎవరిపైనా ప్రయోగించడు. పరుల సొమ్ముకోసం ఆరాటపడడు. తనకు కలిగినంతలో అందరికీ ఉపకారం చేస్తాడు. పైగా వృద్ధుడు.ఆయనకు కామందకుడనే కుమారుడు ఉన్నాడు. తండ్రి సకల విద్యాకోవిదుడు కాగా, కొడుక్కు మాత్రం చదువు అబ్బలేదు. వీరసేనుడు అతనితో పదిరోజులు స్నేహం చేశాడు. ఒకనాడు.. "మిత్రమా! ఇంతకాలం నువ్వు పెళ్లి చేసుకోలేదేం?! నీకు పిల్లనిస్తామని ఎవరూ రాలేదా?" అని అడిగాడు వీరసేనుడు.**

"నాకు నచ్చిన పిల్ల ఇంతవరకూ దొరకలేదు" అని కామందకుడు సమాధానం ఇచ్చాడు.

"నా ఎరుకలో నీకు తగిన సంబంధం ఉంది. ఆమె రత్నాకర నగరానికి మహారాణి. అందంలో రంభ. విద్యలలో సరస్వతి" అని వీరసేనుడు ఇంకా ఏదో చెబుతుండగానే.. "అలాంటి పిల్లే కావాలి.. నాకు అలాంటి పిల్లే కావాలి!" అన్నాడు కామందకుడు.

"కానీ, ఆమెకు పరకాయ ప్రవేశం, మహేంద్రజాలం వంటి విద్యలు తెలుసు. నువ్వు మీ తండ్రిగారిని అడిగి, గజకర్ణ %--% గోకర్ణ విద్యలు సంపాదించుకో. ఆ తరువాత ఆమెను జయించి, పెళ్లాడటం ఎలాగో నేను చెబుతాను" అని వీరసేనుడు ప్రబోధించాడు.

దాంతో కామందకుడు తండ్రి వద్దకు వెళ్లి.. కాంతిసేన గురించి చెప్పాడు. తనకు రెండు విద్యలూ ఇమ్మని అడిగాడు.

"మనకు రాచకన్యలు ఎందుకు నాయనా?! నీలాంటి అల్పప్రజ్ఞావంతుడు అందలం ఎక్కాలని ఆశ పడకూడదు. దొరికిన దాంట్లో సంతృప్తి పడటం నేర్చుకో" అని నచ్చజెప్పాడు జలంధరుడు.

అయినా కామందకుడు వినలేదు. తనకు విద్యలు ఇవ్వకపోతే, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విసిగిపోయిన జలంధరుడు చివరికి అంగీకరించాడు.

"రెండు విద్యలూ భరించే శక్తి నీకు లేదు. కనుక గజకర్ణ విద్య ఇస్తున్నాను. తెలివి గలవాడవైతే ఆ విద్యతోనే అనుకున్నది సాధించుకోగలవు" అని చెప్పాడు.

కామందకుడు సరేనంటూ వీరసేనుడితో కలిసి రత్నాకర నగరానికి వెళ్లాడు. ఊరి బయట విడిది చేసి.. "నా మిత్రులను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పుకోవాలి. లేదా మేం తీసుకోబోయే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుంది" అని కాంతిసేనకు వర్తమానం పంపాడు.

కాంతిసేన వెంటనే తన చెలికత్తె అయిన కేసరిణితో తిరుగు సందేశం పంపించింది.

"ఆర్యా! తమముందు మా మహారాణి తన విద్యలను ప్రదర్శించదు. ఇంతకుముందు వచ్చినవారంతా ఆమెను మోసగించబోయి.. వారే మోసపోయారు. దీనిలో ఆమె తప్పేమీ లేదు. ఆమె ప్రస్తుతం మిమ్మల్ని పెళ్లాడటానికి అంగీకరించింది. ఆమెను చేపట్టి, మీ విద్యలను ఆమెకిచ్చి.. ఆమె విద్యలను మీరు గ్రహించండి" అన్నది కేసరిణి.

"గతంలో మీ మహారాణి చేసిన మోసాలన్నీ నాకు తెలుసు. తాళి కట్టిన తరువాత మాత్రమే.. నా విద్యలను ఆమెకిస్తాను" అని జవాబిచ్చాడు కామందకుడు.

"సరే.. ఏర్పాటు చేస్తాను" అంటూ వెళ్లింది కేసరిణి.

పెళ్లినాడు ఒక దాసికి తన వేషం వేసి పంపింది కాంతిసేన. కామందకునికి ఆ వైనం తెలియక దాసి మెళ్లోనే పుస్తె కట్టాడు. వెంటనే తన విద్యను ఆమెకు ధారపోశాడు. వెనువెంటనే ఆ దాసి, ఆ విద్యను కాంతిసేనకు ఇచ్చేసింది. క్షణం ఆలస్యం లేకుండానే కామందకుడు కారాగారం పాలయ్యాడు.

వీరసేనుడు, అతని మిత్రులు హతాశులై.. ఆ వార్తను జలంధరుని చెవిన వేశారు. ఆయన పాపం కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు. ఆ సమయానికి అక్కడ జలంధరుని శిష్యుడు రత్నపాదుడనే వాడున్నాడు.

"గురువుగారూ! మీ గోకర్ణ విద్యను నాకు ప్రసాదించండి. ఆ విద్య సాయంతో కాంతిసేనను జయించి, మన కామందకుణ్ని రక్షిస్తాను. అలా చేయలేకపోతే నేను తిమ్మరుసు మనవడినే కాదు" అన్నాడు.

"నాయనా! నువ్వు బుద్ధిమంతుడివి. చెప్పిన పని తప్పకుండా చేయగలవని నాకు నమ్మకం ఉంది. నీకిప్పుడే మంత్రోపదేశం చేస్తాను. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా కార్యం చక్కపెట్టుకుని రా" అంటూ జలంధరుడు విద్యను ఉపదేశించాడు.

వెంటనే రత్నపాదుడు బయల్దేరి రత్నాకర నగరానికి వెళ్లాడు. గోకర్ణ విద్యా ప్రభావంతో అక్షౌహిణుల కొద్దీ సైన్యాన్ని సృష్టించాడు. భేరీ భాంకారనాదాలతో సేనావాహిని నగరాన్ని ముట్టడిస్తున్నట్లు మాయ కల్పించాడు.

ఉరుములేని మెరుపులా వచ్చిపడ్డ ఉపద్రవానికి పౌరులందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, పారిపోవడం మొదలుపెట్టారు. కాంతిసేన, 'ఇదంతా నిజం కాదు. ఎవరూ భయపడవద్దు'.. అని అందరికీ నచ్చజెప్పింది. కానీ, ఎవరికీ ధైర్యం చాలలేదు.

కొద్దిసేపటికి సైన్యాలన్నీ మాయమైపోయాయి. ఆ అలజడి నుంచి తేరుకునేంతలోపే భూకంపం పుట్టింది. రత్నాకర నగరం బొంగరంలా తిరగసాగింది. ఇళ్లన్నీ కూలిపోతుండగా పౌరులందరూ హాహాకారాలు చేయసాగారు. ఇంత జరుగుతున్నా రత్నపాదుడు ఎవరికీ కనిపించడం లేదు. జరుగుతున్న దానికి కారణం ఏమిటో, ఈ ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో కాంతిసేనకు అర్థం కావడం లేదు. మరికొద్దిసేపటికి భూకంపం ఆగింది. పడిపోయిన ఇళ్లన్నీ ఎప్పటిలాగే నిలబడ్డాయి.

'హమ్మయ్య!' అనుకునేంత లోగానే ఆకాశం నిండా చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. వర్షానికి బదులుగా పిడుగులు కురవసాగాయి. రత్నాకర నగరం భీకర జ్వాలల్లో చిక్కుకుపోయింది. ఈ మహాప్రళయానికి పౌరులందరూ తల్లడిల్లిపోసాగారు. కలలో వచ్చిన బాధకు ఉలిక్కిపడి మేల్కొనగానే ఏమీ కనిపించని విధంగా.. మళ్లీ కొంతసేపటికి అంతా సద్దుమణిగింది.

పౌరులందరూ కాంతిసేన వద్దకు పోయి.. దీనికి ఎలాగైనా ప్రతిక్రియ చేయాలని మొరపెట్టుకున్నారు.

కాంతిసేన వారికి ధైర్యం చెప్పి.. "మన నగరంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే జాడలు తీసి రండి" అని నాలుగు దిక్కులకూ దూతలను పంపించింది.

అలా వెళ్లిన దూతలు కొందరికి.. ఒక దేవాలయంలో రత్నపాదుడు కనిపించాడు.

"అయ్యా! మీరెవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించారు.

"నేనెవరైతే మీకెందుకు.. నా జోలి మీకేల?" అంటూ వారిని తిరస్కారంగా తోలేశాడు రత్నపాదుడు.

ఆ దూతలు మహారాణికి వార్త నివేదించారు. అప్పుడామె కేసరిణిని అతని మీద ప్రయోగించింది.

రత్నపాదుడి దగ్గరికి వచ్చిన కేసరిణి.. "ఆర్యా! మీ వేషం చూస్తుంటే భూసురులని తెలుస్తున్నది. మా నగర ప్రజలకు ఆశ్చర్యకరమైన వింతలను కనబరిచినవారు తమరే అనుకుంటాను. మా మహారాణి మీ క్షేమం తెలుసుకుని రమ్మంది" అని చతురంగా మాట్లాడింది కేసరిణి.

కొన్ని విలువైన బహుమతులను కూడా సమర్పించింది. అందుకు రత్నపాదుడు మెత్తబడకుండా.. "ఓహో! నువ్వు కేసరిణివా? మీ మహారాణి ఆతిథ్యానికి సంతోషించాను. మాది దక్షిణ దేశం. దేశాటన చేస్తుంటే మీ ఏలికసాని మాయావిద్యా ప్రాభవాన్ని గురించి అందరూ చెప్పుకోగా విని వచ్చాను. అవును గానీ, నేను చూపించిన వింతలకు, మీ మహారాణి ప్రతిజాలం ఏమీ చేయలేదేం?!" అన్నాడు.

అప్పుడు కేసరిణి వినయంగా.. "అయ్యా! మీ సామర్థ్యం అనన్య సామాన్యమైనది కదా! మీ ప్రభావంలో వెయ్యోవంతు కూడా మా కాంతిసేన వద్ద లేదు. ఇప్పుడామె మిమ్మల్ని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉంది. విద్యలలో తనను ఎవరు ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని గతంలోనే ఆమె ప్రతిజ్ఞ చేసింది. కనుక రాజ్యలక్ష్మితోపాటు ఆమెను కూడా చేపట్టండి" అని విన్నవించింది.

రత్నపాదుడు పరిహాసంగా నవ్వి.. "కేసరిణీ! మీ రాజపుత్రిక చరిత్రంతా నేను గతంలోనే విన్నాను. ఇదివరకు చాలామందిని ఇలాగే మోసగించిందట కదా! మీ మాయలో పడటానికి నేను భద్ర శరభులు, శంతన వీరసేనుల వంటివాణ్ని కాను. ఆమె టక్కు - టమారాలు నాముందు చెల్లవు. మర్యాదగా మా గురుపుత్రుణ్ని విడుదల చేయకపోతే, మీ నగరాన్ని నట్టేట్లో ముంచిపోతాను" అన్నాడు.

"ఆర్యా! మీవద్ద నిజం దాచడం ఎందుకు? మేము చాలామంది వంచకులను మోసగించిన మాట నిజమే! తన మాయకు లోబడకుండా మిగిలిన వారినే వివాహం చేసుకోవాలని మా కాంతిసేన కోరిక. మీరు అన్నిటికీ అతీతులు కాబట్టే మిమ్మల్ని వరించింది" అని మరోసారి చెప్పింది కాంతిసేన.

"నేను మీ రాజపుత్రికను పెళ్లాడదలుచుకున్నప్పుడు కదా ఇదంతా. నాకు ఆమెపై అనురాగం లేదు. నాతో వాదించడం మాని, మా గురుపుత్రుణ్ని విడిపించి తీసుకురా" అని హుంకరించాడు రత్నపాదుడు.

కేసరిణి పోయి, కాంతిసేనకు అంతా నివేదించింది. ఆమె మరికొన్ని మాయోపాయాలు పన్ని, రత్నపాదుణ్ని లొంగదీయాలని ప్రయత్నించింది. కానీ, సఫలం కాలేదు. చివరికి కాంతిసేనే స్వయంగా అతని వద్దకు వెళ్లి, నమస్కరించి నిలబడింది.

"ఆర్యా! మీరు ఎరుగని ధర్మాలుండవు. భద్రుడు, శరభుడు ఉత్తమవంశంలో జన్మించిన వారైనా.. ఆ విద్యలకు అర్హులు కారు. టక్కరి %--% టమారి గజదొంగలు. వారి వద్ద మాయా విద్యలుంటే లోకానికి ఎంతటి అపకారమో ఆలోచించారా?! వీరసేనుడు రాజపుత్రుడే అయినా విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను అవమానించాలని ప్రయత్నించాడు. ఇక మీ గురుపుత్రుని చాపల్యం మీకు తెలియంది కాదు. వీళ్లందరినీ నేను పరాభవించక పోతే నా రాజ్యాన్ని నేను కాపాడుకోలేను. అటువంటి దుర్జనుల వద్ద అటువంటి విద్యలు ఉండకూడదు. కానీ, మీరు ఉత్తములు కనుక, అన్ని విద్యలూ ఉండవచ్చు. మీకిప్పుడే నా విద్యలను ధారపోస్తున్నాను. దయచేసి తీసుకోండి. మీ గురుపుత్రుణ్ని కూడా విడుదల చేస్తున్నాను" అని అతని హృదయం కరిగేలా మాట్లాడింది."నీ విద్యలు మాకు అవసరం లేదు. మా గురుపుత్రుణ్ని విడుదల చేయి. అతను నీమీద మనసుపడ్డాడు కనుక, అతణ్ని వివాహమాడు" అన్నాడు రత్నపాదుడు.

"అయ్యా! సర్వజ్ఞులైన తమరే ఇలా సెలవివ్వడం ఆశ్చర్యంగా ఉంది. అధమునికి ఆలిగా ఉండటం కంటే, ఉత్తమునికి దాసిగా ఉండటం మేలని పెద్దలు చెబుతారు. అదీకాకుండా నన్ను విద్యలలో ఓడించిన వాడినే పెళ్లాడతానని ప్రతిజ్ఞ చేశాను. వ్రతభంగానికి ఒప్పుకోలేను" అని సమాధానం ఇచ్చింది కాంతిసేన.ఆమె మాటలను రత్నపాదుడు ఖండించాడు. దాంతో వారిమధ్య వాదం పెరిగింది. అది ఎంతకూ తెగలేదు. చివరికి జలంధరుడు వచ్చి, వారికి రాజీ కుదిర్చాడు.

గురువు ఆజ్ఞ మేరకు రత్నపాదుడు, కాంతిసేనను వివాహం చేసుకున్నాడు. కామందకుడు ప్రధాని అయ్యాడు. భద్ర, శరభులు, శంతనుడు పరిహాస సఖులుగా నియమితులయ్యారు. వీరసేనుణ్ని సామంతునిగా చేసుకుని, రత్నపాదుడు చాలాకాలం హాయిగా రాజ్యం చేశాడు.

## ప్రమాదం లో స్వేచ్చా, ప్రజాస్వామ్యం, ప్రశ్నార్థకము గా మారిన జర్నలిస్టుల ఐక్యత.



**వనపర్తి (కొల్లాపూర్) జూన్ 10 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనా భారత దేశం లో, తెలంగాణ రాష్ట్రం లో జర్నలిస్టుల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదం లో పడుతోందని, అందులోనూ జర్నలిస్టుల ఐక్యత ప్రశ్నార్థకం గా మారుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని స్థానిక టీఎన్జీవో సమావేశ భవనం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం ఘనం గా జర్నలిస్టులు నిర్వహించారు. జిల్లా మహాసభల సమావేశం లో బసవపున్నయ్య, తాటికొండ కృష్ణ మాట్లాడుతూ గత ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యం లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక పోవడం తో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల కోసం ఎన్నో పోరాటాలు చేశామని వారన్నారు. గతం లో పనిచేసిన, ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించు కోక పోవడం, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోవడం దుర్మార్గమని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎంతో మంది జర్నలిస్టులు పాతిక, 30 సంవత్సరాలకు పైగా పని చేసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లు గాని, ఇండ్ల స్థలాలు గాని కేటాయించక పోవడం ప్రభుత్వాల అన్యాయమన్నారు. సామాన్యులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి అనుసంధానం గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులపై అధికార, విపక్ష నాయకులు దాడులకు పాల్పడటం విచారకరమని బసవ పున్నయ్య తాటికొండ కృష్ణలు ఆవేదన ఆందోళనను వెలిబుచ్చారు. ప్రజల సంక్షేమం కోరే జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబాల యోగక్షేమాలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉందని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జర్నలిస్టులకు గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ముందుండి నడిపించిన జర్నలిస్టులకు గత సీఎం కేసీఆర్ ఏ మాత్రం న్యాయం చేయలేక పోయారని ఘాటు గా వారు విమర్శించారు. జర్నలిస్టులంతా పార దర్శకం గా, నీతి నిజాయితీ గా ప్రజా సమస్యలపై గలమెత్తుతూ సామాన్యులకు న్యాయం చేసే విధం గా కథనాలను ప్రచురించాలని ఈ సందర్భం గా బసవ పున్నయ్య, తాటికొండ కృష్ణలు జర్నలిస్టులకు సూచించారు. జర్నలిస్టులను ఆయా సంస్థలు గుర్తించి వార్త కథనాలు రాయించుకుంటూ ఇచ్చే గుర్తింపు కార్డులను అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాలని వారన్నారు. అక్రిడేషన్ కార్డుల కాల పరిమితి అయిపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించడం దారుణమని, ఇప్పటికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డులను, రైల్వే పాసుల రాయితీని వెంటనే జర్నలిస్టులందరికీ ఇవ్వాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రెస్ అకాడమీ జర్నలిస్టులను విచ్ఛిన్నం చేయకుండా, వివక్ష చూప కుండా ప్రతి జర్నలిస్టుకు శిక్షణ, నైపుణ్య తరగతులు నిర్వహించాలని వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ని డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అందు కోసం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బాధ్యత తీసుకోవాలని వారు కోరారు. ఉమ్మడి జిల్లా లో ఎక్కడా లేని అక్రిడేషన్ కార్డుల కంటే వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల సంఖ్య అధికం గా ఉందని, ఈ జర్నలిస్టులంతా ఐక్యమత్యం గా సమస్యల పై పోరాడి సాధించు కోవాలని జర్నలిస్టులకు వారు గుర్తు చేశారు. గత 30 ఏళ్ల క్రితమే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రం లో ప్రెస్ క్లబ్ ఏర్పడి ఐక్యం గా ఉండి దాదాపు 50 మంది విలేకరులు ఇండ్ల స్థలాలు, ఇండ్లను సాధించుకున్నారని, ఈ సందర్భం గా పెబ్బేరు మండల జర్నలిస్టులను బసవ పున్నయ్య, తాటికొండ కృష్ణ లు అభినందించారు. .సుదీర్ఘ కాలం గా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని వాటిపైన ఐక్యం గా పోరాడేందుకు కనీసం వందమంది కలిసి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఉమ్మడి గా ఉంటూ ఐక్యం గా సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు జర్నలిస్టులకు గుర్తు చేశారు. ఈడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం లో ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని కార్యాచరణ అమలు కోసం కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందనీ వారు జర్నలిస్టులకు గుర్తు చేశారు. వనపర్తి జిల్లా సమావేశ కార్యక్రమం లో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, సీనియర్ జర్నలిస్టులు రమేష్, పూరి సురేష్ శెట్టి, పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు..



**గన్నేరువరం: నేటి సత్యం జూన్ 10 (ముడికే రమేష్ యాదవ్):** గన్నేరువరం మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేయగా మండల కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాతంగి అనిల్, ఒడ్నాల నరసయ్య, నేలపట్ల కనకయ్య, నాయకులు బేతల్లి రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దుడ్డు మల్లేశం, చింతలపల్లి నరసింహారెడ్డి, బద్ధం సంపత్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, మార్గం మల్లేశం, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ , హనుమన్ల నర్సయ్య,తాళ్ల పెల్లి రవి గౌడ్, లింగంపల్లి హరీష్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కశ్మీర్ వివాదం.. ట్రంప్ మధ్యవర్తిత్వంపై అమెరికా కీలక వ్యాఖ్యలు

కశ్మీర్ వివాదంలో బయటి వ్యక్తుల జోక్యాన్ని భారత్ మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, అమెరికా మాత్రం ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నించినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ నిన్న వ్యాఖ్యానించారు.

ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన గురించి ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బ్రూస్ బదులిస్తూ "అధ్యక్షుడి మనసులో ఏముందో, ఆయన ప్రణాళికలేంటో నేను చెప్పలేను" అన్నారు. అయితే "అధ్యక్షుడు ట్రంప్ వేసే ప్రతి అడుగు దేశాల మధ్య దశాబ్దాల విభేదాలను, యుద్ధాలను పరిష్కరించడానికేనని మనందరికీ తెలుసు. కాబట్టి, ఆయన అలాంటి (కశ్మీర్) అంశాన్ని పరిష్కరించాలనుకోవడంలో ఆశ్చర్యం లేదు" అని ఆమె పేర్కొన్నారు. వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ "జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఏ సమస్య అయినా భారత్, పాకిస్థాన్ ద్వైపాక్షికంగానే పరిష్కరించుకోవాలన్నది మా సుదీర్ఘకాల జాతీయ విధానం. ఆ విధానంలో ఎలాంటి మార్పు లేదు. పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడమే ప్రస్తుతం మిగిలి ఉన్న అంశం" అని స్పష్టం చేశారు. పొరుగు దేశాలతో వివాదాల్లో మూడో వ్యక్తి ప్రమేయాన్ని భారత్ తిరస్కరించడానికి 1972 నాటి తాష్కెంట్ ఒప్పందం కూడా ఒక ఆధారమని ఆయన గుర్తుచేశారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 11 జూన్ 2025

# మలైకా... గుండెలు కోస్తున్నావు ఎందుకిలా?



బాలీవుడ్ స్టార్ నటి మలైకా అరోరా అనగానే గుర్తుకు వచ్చేది.. అర్జున్ కపూర్. భర్త నుంచి విడిపోయి తనకన్న చిన్నవాడైనా బోనీ కపూర్ కుమారుడు అర్జున్ కపూర్ తో కొన్ని సంవత్సరాలుగా డేటింగ్ లో ఉంటున్న సంగతి తెలిసిందే. మలైకా అరోరా తన కంటే 12 ఏళ్లు చిన్నవాడితో ప్రేమలో పడింది.బాలీవుడ్ లో వీరిప్రేమ చాలా డిఫరెంట్. ఎన్ని విమర్శలు వచ్చినా వీరు మాత్రం కలిసే ఉంటున్నారు. సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ ను వివాహం చేసుకుంది. అయితే ఏమైందో ఏమో.. 19 ఏళ్ల తర్వాత విడాకులు తీసుకుంది. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. ఇక మలైకా ఆ తరువాత బాలీవుడ్ యువ హీరో అర్జున్ కపూర్ తో డేటింగ్ చేస్తుంది. దాదాపు 5 ఏళ్లుగా అర్జున్ కపూర్ మలైకా అరోరా.. ప్రేమలో మునిగి తేలుతున్నారు. అంతే కాదు వీరు సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలు వేకేషన్స్ పలు ఫంక్షన్లకు కూడా హాజరవుతూ.. అక్కడి ఫోటోస్ షేర్ చేస్తూ అలరిస్తున్నారు.ఇదిలా ఉంటే.. లేటు వయసులోనూ ఈ భామ ఘాటు అందాలను ఆరబోస్తోంది. నెటిజన్స్ ను పెంచుకునేందుకు తన అందాల ఆరబోతతో కుర్రకారుకు కిక్కెక్కిస్తుంది. మలైకా అరోరా తాజాగా ఆమె ఇన్ స్టాగ్రామ్ వేదికగా పలు ఫోటోస్ ను షేర్ చేసింది. అందులో మలైకా స్కై బ్లూ డ్రెస్ లో మెరిసింది.ఈ డ్రెస్ లో ఈ భామ తన అందాలతో కుర్రకారు గుండెలో గుబులు పుట్టించేలా ఫోజులు ఇచ్చింది. ఇక మలైకా అరోరా క్లీవేజ్ ట్రీట్ థైస్ షోతో నెటిజన్స్ కు హాట్ ట్రీట్ ను ఇచ్చింది. ఈ ఫోటోస్ చూసిన నెటిజన్స్ లైక్స్ కామెంట్స్ పాస్ చేస్తున్నారు.మలైకా అరోరా ఏదో ఒక విషయంతో వైరల్ అవుతూనే ఉంటుంది. ముఖ్యంగా ఆమె గ్లామరస్ ఫోటో షూట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎలాంటి ఫోటో పోస్ట్ చేసిన కూడా అందులో గ్లామర్ డోస్ అయితే హై రేంజ్ లో ఉండేలా చూసుకుంటుంది. ఇక ఐదు పదుల వయసులోనూ తన అందాలతో యువ హీరోయిన్లకు పోటీనిస్తూ.. వారికి చెమటలు పట్టిస్తోంది.

# బోల్డ్ సన్నివేశాలపై తమన్నా కామెంట్స్



మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభించి రెండు దశాబ్దాలకు పైగా అయ్యింది. ఇన్నాళ్ల కెరీర్ లో తమన్నా ఎక్కువ శాతం హీరోల సినిమాల్లో రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్ గానే నటించింది. చాలా తక్కువ సందర్భాల్లో మాత్రమే ఆమె లేడీ ఓరియంటెడ్ సబ్జెక్ట్ ను ఎంపిక చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఈమె కాస్త డిఫరెంట్ జోనర్ లో వెళ్తోంది.ఇటీవల ఒక వెబ్ సిరీస్ కోసం హాట్ రొమాంటిక్ సన్నివేశాల్లో నటించి అందరికి షాక్ ఇచ్చింది. ట్రైలర్ లో తమన్నా యొక్క బోల్డ్ సన్నివేశాలు చూసి చాలా మంది సిరీస్ గురించి మాట్లాడుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో లస్ట్ స్టోరీస్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది.
ఇటీవల ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ బోల్డ్ సన్నివేశాల గురించి.. రొమాంటిక్ బెడ్ రూమ్ సన్నివేశాల గురించి మాట్లాడింది. తనకు అలాంటి సన్నివేశాలు చేయాలనే ఆసక్తి లేదు.. కానీ కథ మరియు స్క్రీన్ ప్లే డిమాండ్ చేయడం వల్లే చేయాల్సి వస్తుంది అన్నట్టు సమాధానం ఇచ్చింది. ఒక హద్దు మేరకు తాను బోల్డ్ సన్నివేశాల్లో నటిస్తాను అన్నట్లుగా పేర్కొంది. అంతే కాకుండా తన నుండి ముందు ముందు మంచి కంటెంట్ బేస్ట్ సిరీస్ లు మరియు సినిమాలు వస్తాయి అన్నట్లుగా అభిమానులకు హామీ ఇచ్చింది. ఇదే జోరుతో తమన్నా కొనసాగితే కచ్చితంగా వచ్చే పదేళ్ల పాటు కూడా తమన్నా హీరోయిన్ గా కంటిన్యూ అయ్యే అవకాశాలు ఉన్నాయి.
ప్రస్తుతం తమన్నా తెలుగు లో చిరంజీవికి జోడీగా భోళా శంకర్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మరోవైపు తమిళంలో రజనీకాంత్ కు జోడీగా జైలర్ సినిమా లో కూడా నటిస్తోంది. మలయాళం లో కూడా స్టార్ కు జోడీగా నటిస్తోంది. ఇక హిందీ లో ఈమె సిరీస్ లు మరియు సినిమాలు వస్తూనే ఉన్నాయి.

# ముద్దుగుమ్మ అందాల బంతి ఆట



ముద్దుగుమ్మ అందాల బంతి ఆట తాజాగా ఈమె బాల్‌తో గేమ్ ఆడుతున్న ఫోటోలను షేర్ చేసింది. విభిన్నంగా ఈమె ఫోటో షూట్స్ ఉంటాయనే టాక్ ఎప్పటి నుంచో ఉంది. %దీఎ: ుబజూఖుఎఱ ణవంఎ ఎ 2 ణవష 2024 8:00ాావీ% ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన శర్వరి వాగ్ ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది. నటిగా తక్కువ సమయంలోనే మంచి ప్రాజెక్ట్‌ల్లో ఛాన్స్‌ను దక్కించుకుంది. 2020లో అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన ది ఫర్గాటెన్ ఆర్మీలో ఈ అమ్మడు నటించి మెప్పించింది. ఆ తర్వాత బంటీ ఔర్ బబ్లీ 2 తోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కింది. నటిగానే కాకుండా అందాల ఆరబోత విషయంలోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కడంతో ఆమెకు మరిన్ని సినిమాల్లో ఛాన్స్‌లు రావడం జరిగింది. ఆమె వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా తన నటన ప్రతిభను కనబర్చే అవకాశాలు చాలానే వచ్చాయి. %ూశ్రీఖఎఖఅఎబ్వ / ాశ్ఖుఎవఎ: 0.00% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ ాశ్రీంశీ =ఘుఎ% - నా నుంచి మరిన్నీ సీతాకోకచిలుకలు! నటిగా వరుసగా సినిమాలు సిరీస్‌లు చేస్తూనే మరో వైపు సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సినిమాలతో వినోదాన్ని పంచుతూ ఉండే శర్వరి వాగ్ సోషల్ మీడియా ద్వారా అందాలను చూపించడంతోనూ వినోదాన్ని పంచుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటరాఉ. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్‌లో రెండు మూడు సినిమాలను చేయడంతో పాటు, వెబ్ సిరీస్‌లోనూ నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటించాలని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

%ట్ట్రజూం://ఱఱఱ.బజూఖుఎఅ.ఎశీఎ/వఛవతీఖుఅఎవఛ/ఖఱతీవంం-ఎష్ఘుతీ-ఘుతీఅ-ఖుస్త్రష్ట్ర-జూశ్రీఖుఎఅఎస్త్ర-ఛ్తీఖుఱఅజవ-జూశీంవం-1397900




# లోకల్ టైటిల్‌తో సమంత హాలీవుడ్ డెబ్యూ?

ఎన్నో ఆశలు శాకుంతలండిజాస్టర్ అవ్వడం సమంతను తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. కానీ ఇండియన్ వెర్షన్ సిటాడెల్‌తో అన్ని తప్పులను సరిచేయబోతోంది. ఫ్యామిలీమ్యాన్ సృష్టికర్తలు రాజ్ అండ్ డికె దర్శకత్వంలో ఈ క్రేజీ సిరీస్ ని అవెంజర్స్ ఫేం రస్సో బ్రదర్స్ నిర్మిస్తున్నారు. ఇంతలోనే సమంత ఓ ఆంగ్ల చిత్రాన్ని కూడా ప్రారంభించబోతోందని ఇటీవల ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఈ సినిమా టైటిల్ కూడా రివీలైంది.
ఎస్ మురారి రాసిన అరేంజ్ మెంట్ ఆఫ్ లవ్ అనే నవల ఆధారంగా రూపొందనున్న ఈ చిత్రానికి చెన్నై స్టోరిఅనే టైటిల్ ని ఎంపిక చేసారు. ఇది హాలీవుడ్ సినిమా అని ప్రచారమవుతున్నా టైటిల్ మాత్రం లోకల్ గా ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రం ఇంగ్లీష్- తమిళం-తెలుగులో విడుదల కానుంది. ఇది ఇంగ్లీష్ రోమ్-కామ్. ఇందులో సమంత -వివేక్ కల్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఫిలిప్ జాన్ దర్శకత్వం వహిస్తారు. త్వరలో సెట్స్‌కి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. మీడియా కథనాల ప్రకారం -చెన్నై స్టోరీ కథాంశం ఆసక్తికరం. తల్లి మరణించిన తర్వాత తన స్వస్థలమైన చెన్నైకి వెళ్లే యువకుడి చుట్టూ కథ తిరుగుతుంది. ఆ యువకుడు తన నుంచి దూరమైన తండ్రి కోసం వెతికే క్రమంలో ఒక మహిళ(సమంత)ను కలుస్తాడు ఒక ప్రైవేట్ డిటెక్టివ్ ని తన తండ్రిని కనిపెట్టేందుకు నియమిస్తాడు. అటుపై ఏం జరిగిందనేది తెరపై చూడాల్సిందే. నవలను వెండితెర అనువాదంగా మలుస్తున్నారు కాబట్టి ఈ సినిమాపై క్యూరియాసిటీ నెలకొంది.సమంతకు ఉన్న పాన్ ఇండియన్ అప్పీల్ -చెన్నై స్టోరి బిజినెస్‌కి పెద్ద సాయం కానుంది. సిటాడెల్ ఇండియన్ వెర్షన్ తో సమంత పేరు మరోసారి మార్మోగడం ఖాయం. అది కూడా చెన్నై స్టోరీకి అదనపు బలం. సమంత పలు భారీ చిత్రాలకు కమిట్ మెంట్లు ఇచ్చింది. ఇటీవల విజయ్ దేవరకొండ సరసన ఖుషిలో నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా త్వరలో విడుదల కావాల్సి ఉంది.